కౌన్సిల్ ప్రస్తావన:- 42

***విషయము:-*** పురపాలక సంఘం, ఇల్లందు - ఇంజనీరింగ్ విభాగం - నీటిసరఫరా విభాగం - జనరల్ ట్యాప్, కమర్షియల్ ట్యాప్ మరియు బి.పి.యల్ ట్యాప్ కనెక్షన్స్ నెలసరి నీటి కుళాయి రేట్లు పెంచుట గురించి- ది:01.12.2014 నుండి అమలు చేయుట-గురించి.

***సందర్భము:-*** ఎ) పురపాలక సంఘం, ఇల్లందు ప్రత్యేక అధికారి గారు నీటి కుళాయి చార్జీలు పెంచుతూ ఆమోదించిన తేది:15.03.2013.

బి) కమీషనర్ పురపాలక సంఘం, ఇల్లందు గార్ల ఆదేశముల ప్రకారముగా తేది:18.11.2014.

ఇల్లందు పురపాలక సంఘ ప్రత్యేక అధికారి గారు పై సందర్భమును అనుసరించి కరెంటు వినియోగ చార్జీలు నీటి శుద్ధి చేయుటకు ఉపయోగించు ఆలం, బ్లీచింగ్, కెమికల్ రేట్లు పెరిగిపోవడం మరియు వాటర్ వర్క్స్ ఆఫీస్‌మెయిటెనెన్స్, లేబర్ ఎంగేజ్ జీత భత్యములు పెరిగినందున ఇల్లందు పురపాలక సంఘ ఆఫీస్ మెయిన్‌టెనెన్స్ చేయడం చాలా ఇబ్బందికరంగా ఉన్నందున ఇల్లందు పురపాలక సంఘ కమీషనర్ గారు నీటి కుళాయి చార్జీలు తప్పనిసరిగా పెంచవలసి వచ్చినందున ప్రత్యేక అధికారి గారిని కోరినారు. కావున ప్రత్యేక అధికారి గారు నీటి కుళాయి చార్జీలు పెంచుతూ ది: 15.03.2013న ఆమోదం తెలిపినారు.

కాని అట్టి సమయంలో ఎన్నికల ప్రక్రియ పనులు మొదలైనందున వార్డు రిజర్వేషన్లు యస్.సి., యస్.టి., బి.సి ల ఓటర్ల సర్వే ఉన్నందున ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన తరువాత అమలు పరుచుటకు మౌఖిక ఆదేశాలు తెలియజేయడం జరిగినది.

కావున ది: 15.03.2013న ప్రత్యేక అధికారి గారు ఆమోదం తెలిపిన ప్రకారం ప్రస్తుతం వసూలు చేస్తున్న నీటి కుళాయి రేట్లు నెల ఒక్కంటికి రూ॥ 100/-లను డిసెంబరు,2014 నెల నుండి 250/-లకు పెంచుతూ నీటి కుళాయి ఫీజు వసూలు చేయుటకు మరియు అమలు పరుచుటకు పురపాలక సంఘ కమీషనర్ గారు ఆదేశించినారు కావున ఇట్టి అంశమును గౌరవ కాన్సిల్ ముందు ఆమోద నిమిత్తము ప్రవేశపరచనైనది.

(42) ఇల్లందు పురపాలక సంఘం - ఇంజనీరింగ్ విభాగం - నీటి సరఫరా విభాగం
జనరల్ ట్యాప్, కమర్షియల్ ట్యాప్, బి.పి.యల్ ట్యాప్ కనెక్షన్స్ కలవారి నీటి
కుళాయి చార్జీలు పెంపుదల గురించి — నీటి సరఫరాకు ఉపయోగించు మోటార్
మరమ్మతు ఖర్చులు చార్జీలు మరియు నీటిని శుద్ధి చేయుటకు ఉపయోగించు బ్లీచింగ్
కెమికల్ ధరలు పెరిగినందున మరియు వాటర్ వర్క్స్, ఆఫీస్ మెయింటెనెన్స్, పవర్
బిల్ ఖర్చులు పెరిగినందున ఇల్లందు పురపాలక సంఘ ఆఫీస్ మెయింటెనెన్స్ చేయుట
చాలా ఇబ్బందికరంగా ఉన్నందున కమీషనర్ గారు సాధారణ నిధుల సమకూర్చుకొనుటకు
కారణంగా తెలిపినారు నీటి కుళాయి చార్జీలు పెంచవలసి వచ్చినందున ఇల్లందు పురపాలక
సంఘమునకు నియమితులైన ప్రత్యేక అధికారి గారు కోరిన సందర్భంగా ది. 15-03-2013న
నీటి కుళాయి చార్జీలు రూ 100/ నుండి రూ 150/ లు పెంచుతూ ప్రత్యేక అధికారి ఆమోదం
తెలిపినారు. ఇట్టి సమయములో ఎన్నికల ప్రక్రియ పనులు మొదలైనందున, SC, ST
BCల రిజర్వేషన్ కొన్ని చేయుటలో పాటు వార్డు రిజర్వేషన్లు చేయుటకు ఉన్నందున, ఎన్నికల ప్రక్రియ
పూర్తి అయిన తరువాత అమలు పరుచుటకు ప్రత్యేక అధికారి గారు ఉత్తర్వులు తెలియ
చేసినారు, కావున ప్రస్తుతం వసూలు చేస్తున్న నీటి కుళాయి రేటు నెల ఒక్కంటికి రూ 100/ లకు
డిసెంబర్ 2014 నెల నుండి రూ 150/ లకు పెంచుతూ నీటి కుళాయి ఫీజు వసూలు చేయుటకు
ది. 15-03-2013 న ప్రత్యేక అధికారి గారు ఆమోదం తెలిపినందున అమలుపరుచు
నిమిత్తం. పురపాలక సంఘ కమీషనర్ గారు ఇట్టి అంశమును కౌన్సిల్ ముందు ప్రవేశపెట్టు
నది. కావున కౌన్సిల్ సభ్యులు కమీషనర్ గారు తెలియజేసిన అంశములను బట్టి
ప్రత్యేక అధికారి గారు ఆమోదం తెలిపినట్లుగా రూ 150/ లు కాకుండా ఇట్టి
విషయములపై ప్రజలపై ఎక్కువ భారం పడుతుందని భావించిన కౌన్సిల్ సభ్యులు
ప్రస్తుతం వసూలు చేస్తున్న రూ 100/ ల నుండి రూ 200/ లు మాత్రమే వసూలు
చేయుటకు కమీషనర్ గారు ప్రతిపాదించినట్లుగా December నెల నుండి అమలు
పరుచుటకుగాను కౌన్సిల్ ఆమోదం తెలుపుతూ తీర్మానం చేయడమైనది.
కావున రూ 150/ ల నుండి రూ 200/ లకు పెంచుతూ ప్రత్యేక అధికారి
గారు ది. 15-03-2013 తీసుకున్న ఆమోదమును సవరిస్తూ తీర్మానం చేయడమైనది.
కావున నీటి కుళాయి చార్జీలు నెల ఒక్కంటికి రూ 200/ లు 2014 డిసెంబర్ నెల
నుండి అమలు పరిచి వసూలు చేయుటకు కౌన్సిల్ ఆమోదము తెల్పుచున్నది
కావున ఇట్టి అంశము ఆమోదించనైనది.

NOTE:- పెంచిన నీటి కుళాయి చార్జీలు ప్రజాభిప్రాయం తెలుసుకొనుటకు
ప్రజల నుండి మరియు కౌన్సిల్ సభ్యుల నుండి
వచ్చిన విజ్ఞప్తుల దృష్ట్యా ప్రస్తుతం నీటి చార్జీలు 150/ లు
మాత్రమే వసూలు చేయవలెను. ఇట్టి ప్రతిపాదనలతో
కమీషనరు గారు చేయుటకు సభ్యులు అందరూ ఆమోదించినారు.

Ramfa